క్లుప్తంగా

ఎల్‌ఓసీ చెక్కు అందజేత



కోడేరు: మండల కేంద్రానికి చెందిన అఖిలేష్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు శుక్రవారం కోఆప్షన్ మాజీ సభ్యుడు అబ్దుల్ కరీం బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ చెక్కు అందజేశారు. చామంతి రాజు, శరత్, ఆదిరాజు, రామకృష్ణ ఉన్నారు.

కంప్యూటర్ వితరణ



బల్మూర్: మండలంలోని జినుకుంట ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన మామిళ్ల మహేష్ శుక్రవారం కంప్యూటర్ వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సువర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన



ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేట, జకినాలపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శుక్రవారం ఎంపీడీఓ కృష్ణయ్య పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు 6,297 వచ్చాయని, మొత్తం 5300 ఇళ్ల పూర్తయ్యిందని ఎంపీడీఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఓ నరసింహా, పంచాయతీ కార్యదర్శులు ఇబ్రహీం, ముస్తఫా, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



లింగాల: మండలంలోని దారారం, అంబట్‌పల్లి అవుసలికుంట పాఠశాలలను శుక్రవారం ఎంఈఓ బషీర్ అహ్మద్ ఆకస్మిక తనఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు చెందిన పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్



కందనూలు: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర స్థాయి బయోసైన్స్ ఆన్‌లైన్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి బయోసైన్స్ సైన్స్ టాలెంట్ టెస్ట్ అధ్యక్షుడు పి. శేఖర్ గౌడ్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి. జగదీశ్వర్‌రెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

కందనూలు: జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన సాధన డిగ్రీ కళాశాల విద్యార్థినులకు కందికొండ గీత బహుమతులు ప్రధానం చేశారు. ప్రిన్సిపాల్ రాధిక, వనితా క్లబ్ అధ్యక్షుడు అర్థం లలిత, శిశుమందిర్ పాఠశాల హెడ్ మాస్టర్ ప్రసన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

తిమ్మాజిపేట: మండలంలోని అప్పాజిపల్లి గుట్టపై వెలసిన స్వయంభూ లక్ష్మీనర్సింహా స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యుడు చిలుక రాందేవ్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, రమేష్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. మూడు రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనునట్లు పేర్కొన్నారు. శనివారం పోస్టర్ విడుదల చేయనున్నట్లు తెలిపారు.



ఈగలపెంట డీఏవీ ఆంగ్ల పాఠశాలలో..



అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం

సావిత్రిబాయికి ఘన నివాళి

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం నిర్వహించారు. చారకొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రిబాయి జయంతి రోజును ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనలో పూలే దంపతులు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. బిజినేపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితం ఆదర్శమన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో మహిళా ఉపాధ్యాయులను, అధ్యాపకులను సన్మానించారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, బిజినేపల్లి, కల్వకుర్తి, తెలకపల్లి, తాడూరు, కోడేరు, ఉప్పునుంతల, దోమలపెంట, బల్మూరు, అమ్రాబాద్, తిమ్మాజిపేట, వెల్దండ, మన్ననూరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, వంగూరు, లింగాలలో సావిత్రీబాయికి నివాళులర్పించారు. అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.



చారకొండలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



బిజినేపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



నాగర్‌కర్నూల్‌లో..



తెలకపల్లిలో..



కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



పెంట్లవెల్లిలో



మన్ననూర్‌లో..



కొల్లాపూర్ బాలికల గురుకుల కళాశాలలో..

బాధ్యతలు స్వీకరణ



కల్వకుర్తిరూరల్: వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా రామకృష్ణ శుక్రవారం పట్టణంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో అధ్యక్షుడితో పాటు వైస్ ప్రెసిడెంట్ సుద్ద వెంకటసూర్యప్రకాష్, కార్యదర్శి ట్రెజరర్‌లను సన్మానించారు. జిల్లా వైస్ గవర్నర్ కల్మిచర్ల రమేష్, మాజీ అధ్యక్షుడు సుదర్శన్, నాగేశ్వర్‌రావు, జూలూరి రమేష్‌బాబు, రాకేష్, హరికృష్ణ, జిల్లా అదనపు కార్యదర్శి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

త్వరలో ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేస్తాం



పెంట్లవెల్లి: ఆకుతోట అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేస్తామని ఆలయ ధర్మకర్త భీంరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆలయ నిర్మాణం కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. దాతలు సహకరించాలని కోరారు. అనంతరం అదేవిధంగా మాజీ సర్పంచ్ శశికళ, భాస్కర్‌గౌడ్‌లు రూ.20 వేల విరాళంగా అందజేశారు. అర్చకులు లోకేశ్వరయ్య, లోకేశ్, మల్లయ్య, భాస్కరాచారి, రామకృష్ణలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

బల్మూర్: మండలంలోని చెన్నారం గ్రామ శివారులోని నల్ల చెరువు అలుగు తూమును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్‌కు గ్రామానికి చెందిన రైతులు లింగమయ్య, కాశన్న, శ్రీనివాస్ తదితరులు ఫిర్యాదు చేశారు. గ్రామ నల్ల చెరువు ఆయకట్టు కింద సుమారు వంద ఎకరాల వ్యవసాయ సాగు భూమి ఉందని తెలిపారు. చెరువులో నీరు నిల్వ ఉండకుండా వారం రోజుల కిందట గ్రామానికి చెందిన సుక్కారెడ్డి అలుగును ధ్వంసం చేశారని వివరించారు. అనంతరం ఇరిగేషన్, ఆర్డీఓ, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేశారు.

సమన్వయంతో పనిచేయాలి



తెలకపల్లి: గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళ్లాలని ఎంపీడీఓ శ్రీనివాసులు కోరారు. శుక్రవారం మండల కాంప్లెక్స్ కార్యాలయం వద్ద ఈజీఎస్ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 14వ సోషల్ ఆడిట్‌కు సంబంధించి సంబంధిచిన రికార్డును పరిశీలించుకోవాలని, తప్పుఒప్పులు లేకుండా రికార్డులు సరిచూసుకోవాలని సోషల్ ఆడిట్ ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ నర్సయ్య, ముంతయ్య, డీఆర్పీలు, ఈజీఎస్ సిబ్బంది ఎంపీ వెంకటయ్య పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నాగర్‌కర్నూల్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిజినేపల్లి, తిమ్మాజిపేట మండలాల సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

బిజినేపల్లి: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయం వద్ద స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్సవానికి శివకుమార్ ఎంపిక



కల్వకుర్తిరూరల్: పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ ఢిల్లీలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ జాతీయ యువజన ఉత్సవాల కోర్ వలంటీర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆహ్వానం అందిందని ఆయన తెలిపారు.

మల్లు రవిని కలిసిన నాయకులు



తాడూరు: ఎంపీ మల్లు రవిని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి వినోద్‌కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేష్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట్ నియోజక వర్గాలలో పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు. మండలంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఇంద్రకల్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, శ్రీనివాసులు, జావేద్, అన్వర్ ఉన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన బసనమోని శ్రీను(38) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడికి భార్య మంజుల, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

పెంట్లవెల్లి: మండలంలోని ఎంగంపల్లి తండా, మంచాలకట్ట, మాధవస్వామినగర్ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కొల్లాపూర్ డిపో మేనేజర్ ఉమాశంకర్‌కు శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, ఎంగంపల్లి తండా మాజీ సర్పంచ్ గోపినాయక్‌లు వినతిపత్రం అందజేశారు. దీంతో విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు ఉన్నారు.



అచ్చంపేటను సుందరంగా తీర్చిదిద్దుతాం

అచ్చంపేట: పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఎదుట రూ.45లక్షల వ్యయంతో నిర్మించనున్న కల్వర్టు పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎస్‌డీ నిధుల నుంచి రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజ, కౌన్సిలర్ గౌరిశంకర్, డీఈ జలంధర్, గోపాల్‌రెడ్డి, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

మగ్దూంపూర్ వాసికి డాక్టరేట్



లింగాల: మండలంలోని మగ్దూంపూర్ గ్రామానికి చెందిన కేతావత్ జ్యోతి డాక్టరేట్ పట్టా (పీహెచ్‌డీ)అందుకున్నారు. 'నాగర్‌కర్నూల్ జిల్లా బంజార మౌలిక సాహిత్యం పరిశీలన' అనే అంశంపై నిర్వహించిన పరిశోధనకు గాను తెలంగాణ సారస్వత పరిషత్ వారు డాక్టరేట్‌ను ప్రకటించారు. సారస్వత పరిషత్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్మితా నాయక్ పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ విభాగం పట్టాను అందుకున్నారు. గతంలో జ్యోతి భర్త సైదులు, మరిది ఉమాశంకర్ డాక్టరేట్ అందుకోవడంతో ఒకే ఇంటి నుంచి ముగ్గురు పీహెచ్‌డీ పట్టా పొందారు. ఓయూ తెలుగు విభాగం ప్రిన్స్‌పాల్ కాశీం, ఓరియంట్ విభాగం డీఎన్, బీఓ ఎస్ చైర్మన్ పీహెచ్‌డీ పొందిన గిరిజన యువతిని అభినందించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



తెలకపల్లి: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం నిరంజన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో మహిళా సంఘం సభ్యులకు, వీఓఏలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు. కొత్త బైల గురించి అవగాహన కల్పించారు. ఇందిరా మహిళాశక్తి పథకంలో కంపోనెంట్‌లు పూర్తి చేయాలని ఈ సంవత్సరం బ్యాంకు లింకేజీ, టార్గెట్ 603 సంఘాలకు రూ.22.29 కోట్ల టార్గెట్ ఇచ్చామన్నారు. సీసీలు నిరంజన్, నర్సింహ, సుకునయ్య, సుజాత, వీఓఏలు మల్లేష్, నాగలక్ష్మి, ఉమ, నీలమ్మ, గిరిజ, విజయ పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు అప్పగింత

అమ్రాబాద్: పదర మండలం రాయలగండి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థిని ఎవ్వరికి చెప్పకుండా గురువారం బంధువుల ఇంటికి వెళ్లింది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు, ఎస్ఓ ఉమాదేవి బాలిక ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించారు.

కాంగ్రెస్‌లో యువతకు ప్రాధాన్యత

వంగూరు: కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసే యువతకు అధిక ప్రాధాన్యత ఉంటుందని వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎస్ రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన నారమోని శేఖర్‌ను ఆయన శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో వేమారెడ్డి, బద్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపిల్లల పంపిణీ

వెల్దండ: ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేసిన కోడి పిల్లలను మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన యాదమ్మ, రజిత, వెంకటమ్మలకు శుక్రవారం ఐకేపీ అధికారులు పంపిణీ చేశారు. సీసీ యాదగిరి, రాములు, గ్రామ సంఘం అధ్యక్షురాలు యాదమ్మ, ప్రసన్న తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి



అచ్చంపేట రూరల్: పట్టణంలోని సర్వేనంబర్ 293లో గల భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంఎం గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. నాయకులు శ్రీశైలం, బాలస్వామి, అనీల్ పాల్గొన్నారు.

రేపు మెగా వైద్య శిబిరం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సింగోటంలో 5న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తునట్లు మాజీ సర్పంచ్ ఇమిడి శెట్టి వెంకటస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా 6న హెల్త్ సెంటర్ నూతన భవనానికి భూమిపూజ, పలు అభివృద్ధి పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభిస్తారని తెలిపారు.

బోరు డ్రిల్లింగ్

తిమ్మాజిపేట: మండలంలోని గొరిటలో పోచమ్మ గుడి, జెడ్పీహెచ్‌ఎస్ సమీపంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి నిధులతో శుక్రవారం బోర్ డ్రిల్లింగ్ చేశారు. నీరు పుష్కలంగా వచ్చాయి. నాయకులు దామోదర్‌రెడ్డి, రాంచందర్ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న హమాలీ కార్మికుల సమ్మె



హమాలీల సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడుతున్న పాదిల రామయ్య

నాగర్‌కర్నూల్‌రూరల్: సివిల్‌సప్లై హమాలీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. సీపీఎం మండల నాయకుడు పాదిల రామయ్య సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు సుదర్శన్, చంద్రయ్య, శ్రీశైలం, వెంకటయ్య, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



అచ్చంపేట: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎస్టీయూ డైరీ, క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు, హన్మంత్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, సతీష్, అర్జునయ్య, శంకరయ్య, సింగోటం, పాండు నాయక్, విక్రమ్, సుందరయ్య, రవి, శేఖర్, రాజు, సుదర్శన్, నారాయణగౌడు, శ్రీనివాసులు, బోడ రవీందర్, గోపాల్‌రెడ్డి, రామనాథం పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలండర్‌ను డీఈఓ ఏ.రమేష్‌కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్. మురళి, ప్రధాన కార్యదర్శి కె. శ్రీధర్ రావు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో శుక్రవారం పీఆర్టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ ఝాన్సీ రాణి, జీహెచ్‌ఎం భగవాన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కమలాకర్ రావు, మండల అధ్యక్షుడు జంగు నాయక్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఉపాధ్యాయులు గీత, ప్రశాంత్, రజిని, నిర్మల తదితరులు ఉన్నారు.



అభివృద్ధి పనుల పరిశీలన

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధి పనులను శుక్రవారం ఎంపీడీఓ బ్రహ్మచారి పరిశీలించారు. మండలంలోని పాల్మూరు, గుట్టలపల్లి, మేడిపూర్, అల్లాపూర్ గ్రామాల్లో చేపట్టిన కాంపోస్ట్ షెడ్లు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి వాటి నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. గ్రామాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్లసర్వే సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వినోద్, శుభాకర్ తదితరులు ఉన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని జేపీనగర్ తండాకు చెందిన గోపాల్ (40) గురువారం మృతిచెందాడు. మృతుడి సోదరుడు శ్రీరామ్ తన అన్న అనుమానం ఉందని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా కోర్టు విధించినట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామానికి చెందిన నాగరాజు, పోల్కేపాడు గ్రామానికి చెందిన కుర్మయ్య గత నెల 31న డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డారు. ఇద్దరిని శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రామయ్య ఇరువురికి రెండురోజులు జైలు శిక్షతో పాటు, రూ 2,500 జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు రోజుల జైలుశిక్ష

వంగూరు: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి కల్వకుర్తి కోర్టు రెండురోజుల జైలుశిక్ష విధించిందని ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. డిసెంబర్ 17వ తేదీన శ్రీశైలం క్రాస్‌రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా మిట్టసదగోడు గ్రామానికి చెందిన బాలయ్య పట్టుబడ్డాడు. శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా జడ్జి రెండురోజుల జైలుశిక్ష విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

తెలకపల్లి: మండల కేంద్రంలోని మూడో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం రామలక్ష్మన్‌లకు జన్మదిన వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, చిన్నారుల తల్లులు స్వాతి, రత్నాలు, సోని, లక్ష్మమ్మ, అకిల, చిన్నారులు పాల్గొన్నారు.

నల్ల బెల్లం స్వాధీనం

కల్వకుర్తిరూరల్: సర్కిల్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో 780 కేజీల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జిల్లెల్ల వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని జయప్రకాష్‌నగర్ తండా, భగత్‌సింగ్ తండా, రామ్‌నగర్ తండాలో దాడులు నిర్వహించినట్ల పేర్కొన్నారు. నల్లబెల్లంతోపాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు చేసి 200 కిలోల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు, 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని 2 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ వివేక్, నారియా, మహేష్, బీమమ్మ తదితరులు ఉన్నారు.

